RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి: 10 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 08


## నేడు దోర్నాల రానున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి



మంత్రి గొట్టిపాటి రవికుమార్

అగ్నిన్యూస్,పెద్ద దోర్నాల (జనవరి 09) దోర్నాల మండలం లోని గిరిజన గూడాలలో జరుగుతున్నటు వంటి విద్యుత్ మౌలిక ఏర్పాట్లను పరిశీలన నిమిత్తమై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలానికి వస్తున్నట్లు ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటికి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలకనున్నట్లు సమాచారం. మంత్రి గొట్టిపాటి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు.

### మంత్రులు డోలా.. గొట్టిపాటి సమక్షంలో ...

# అట్టహాసంగా టీడీపీలో చేరిన గుంటక

### పలువురు వైకాపా కౌన్సిలర్లు కూడా...

అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి 09)





రాష్ట్ర మంత్రులు డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్‌ల సమక్షంలో, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో మాజీ ఎయంసి ఛైర్మన్, సీనియర్ వైకాపా నేత గుంటక సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. గురువారం రాత్రి 7 గంటల తర్వాత కందుల నారాయణరెడ్డి స్వగృహం నుండి భారీగా అభిమానులు వెంటరాగా, గుంటక బ్రదర్స్,పలువురు వైకాపాను వీడిన కౌన్సిలర్లు పట్టణంలో ప్రదర్శనంగా సౌజన్య ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఈ ప్రదర్శనలో మంత్రులు డోలా, గొట్టిపాటితో పాటు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి,యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు,టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటక మిత్రమండలి, మంత్రులను, ఎమ్మెల్యేలను,ఇతర నాయకులను గజమాలలతో ఘనంగా స్వాగతించారు. అనంతరం గుంటక సుబ్బారెడ్డి, ఆయన అనుయాయులతో పాటు, మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ షెక్షావలి,పలువురు కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. గుంటక, టీడీపీలో చేరడంతో పట్టణంలోనే కాక, మార్కాపురం మండలంలో కూడా వైకాపా పట్టును కోల్పోయినట్లయింది.

### తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు

## ఫాతిమా 194వ జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి9):అభ్యుదయ భారత తొలి ముస్లింమహిళఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194వ జయంతి వేడుక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానో పాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహనీయులను స్మరించుకోవాలని వారి బాట మనకు ఎంతో ఆదర్శం, సమాజాభివృద్ధికి తోడ్పాటు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి. రాందాస్ నాయక్ హాజరై ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో విద్యార్థుల జీవితాలలో మార్పు తెచ్చే విధంగా పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు వీరారెడ్డి సమాజంలోని అణగారిన వర్గాల వారికి విద్యను అందించడానికి కృషి చేసిన వాళ్లలో జ్యోతిబాపూలె, సావిత్రిబాయి పూలే వెంట ఫాతిమా షేక్ నడిచారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉర్దూ ఉపాధ్యాయుడు సయ్యద్ సమీఉల్లా బాష మాట్లాడుతూ ఫాతిమా షేక్ చేసిన కృషి ఆదర్శవంతమైనదని విద్యార్థులు కూడా అలాంటి గుణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

### డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలించిన

## సబ్ కలెక్టర్ త్రివినాగ్

అగ్నిన్యూస్, పెద్దదోర్నాల,(జనవరి 09)



స్తలం మ్యాప్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ త్రివినాగ్

మండల కేంద్రమైన దోర్నాలలో ఏర్పాటు చేసేటువంటి డిగ్రీ కళాశాల భవనాల స్థల పరిశీలన కోసం గురువారం నాడు మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణమునందు స్థల పరిశీలన చేసి స్థలం యొక్క వివరాలు పరిస్థితులను స్థానిక రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అన్ని వివరాలతో జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా మార్కెటింగ్ ఎడి ఉపేంద్ర కుమార్ మండల తహసిల్దార్ కే శాంతి సర్వేయర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిడిపి ఇన్చార్జ్ గూడూరి

- సంచలన కథనాలతో ప్రజల పక్షాన అక్షర పోరాటం చేస్తుందంటూ ప్రశంశలు

(అగ్ని న్యూస్,మార్కాపురం)




అగ్నిన్యూస్ 2025 యర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు,దోర్నాల మండలాల క్యాలెండర్‌ను ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం పట్టణంలోని తన నివాసంలో గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ముందుగా అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరాజు రామకృష్ణ కు , అగ్ని న్యూస్ ప్రేక్షకులకు, పాత్రికేయులకు ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్న అగ్ని టీం ని అభినందించారు. మంచి కథనాలు ప్రసారం చేస్తూ, ప్రజల మన్నలను పొందుతూ, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ముందుకు దూసుకుపోతున్న అగ్ని న్యూస్ దినదిన అభివృద్ధి చెందాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పెద్దారవీడు మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసలరెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాసులరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు జడ్డా రవి, సాఫ్ట్ వేర్ ఉద్యోగి, శివాపురం టిడిపి నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాసుల రెడ్డి, అగ్ని స్టాఫ్ రిపోర్టర్ గుమ్మ నాగార్జున యాదవ్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మేము మైనర్స్... డోంట్ కేర్...

# అంటున్న బైక్ రైడర్స్







అగ్ని న్యూస్,కంభం(జనవరి 09)

పట్టణములోనీ అమరావతి – అనంతపురం జాతీయ రహదారి పై గురువారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. కందులాపురం సెంటర్ లో మార్కాపురం వైపుగా గిద్దలూరు వెళ్తున్న మహీంద్రా వాహనమునకు మార్కాపురం వైపుగా వెళ్లే ఓ మైనర్ బాలుడు ద్విచక్ర వాహనం నడుపుతూ అడ్డుగా వెళ్లి ఢీ కొట్టింది. అయితే ఈ ప్రమాదం లో ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఆ బాలుడు బాలుడు బ్రతుకు జీవుడా అని అక్కడినుండి వెళ్ళిపోయాడు. ఏది ఏమైనా మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ మమల్ని ఎవరు ఆపేది – తగ్గేదే లే అంటూ వాహనాలు నడుపుతున్నారు. తల్లిదండ్రులు కూడా మైనర్ లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దోని, మైనర్ లు వాహనాలు నడిపుతూ మండలం లో యువకులు ఇష్టానుసారంగా మీతిమీరిన వేగంగా వెళ్లడం కూడా సరికాదని ప్రజా సంఘ నాయకులు తెలుపుతున్నారు. ఇకనైనా అధికారులు మైనర్ బాలలు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటారో లేదో మరి!

# రోడ్డు నిర్మాణం కలేనా?

- పాలకులు మారిన రోడ్ల గుంతలకు మోక్షం రాదాయే...!
- గతంలో మంత్రి ఉన్నా ప్రయోజనం శూన్యం...!!





అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి 09)


వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో రహదారి నిర్మాణాలు కలగా మారాయి. ముఖ్యంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమై రెండవ శ్రీశైలం గా పేరుగాంచిన త్రిపురాంతక క్షేత్ర రహదారి నిర్మాణం భక్తులతోపాటు ప్రజలకు సైతం అందని ద్రాక్ష వలె మారింది. రాష్ట్రంలో సంక్రాంతి నాటికి అన్ని రహదారులు సక్రమంగా ఉండాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఉన్నా కూడా నియోజకవర్గంలో త్రిపురాంతకం రోడ్డును పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. గతంలో సాక్షాత్తు మంత్రి చేపట్టినా కూడా త్రిపురాంతక రోడ్డు నిర్మాణ పనులు జరగలేదు. కేవలం రోడ్డు నిర్మాణాన్ని నాటి ముఖ్యమంత్రి వస్తున్నారని నెపంతో అతుకులు వేసి నాటి నిర్మాణాన్ని చేపట్టి ఉన్నారు. గత రెండు నెలల క్రితం రోడ్డు నిర్మాణం పూర్తిగా కావడంతో మరోమారు అతుకుల బొంతల ప్రస్తుత నాయకులు తోతూ మంత్రంగా మమ అనిపించారు. నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలోని త్రిపురాంతకం కు నిత్యం వందలాది వాహనాలు వేలాది మంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు ముఖ్యంగా సోమవారం శుక్రవారం త్రిపురాంతక క్షేత్రానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్తారు. దశాబ్దాలుగా ఈ రోడ్డు నిర్మాణ పనులు మాత్రం భక్తులకు ప్రజలకు అందని ద్రాక్ష వలె మారింది. నాయకులు మాత్రం ఎన్నికల నాడు త్రిపురాంతకం రోడ్డును మరమ్మత్తులు చేపిస్తామంటూ హామీలు ఇవ్వడం ఎన్నికల అనంతరం తూచ్ అనడం రివాజ్ గా మారింది.. ఈ రోడ్డు ఏమి అటవీ ప్రాంతంలో లేదు అందుకు కేంద్ర అనుమతులు అసలు అవసరం లేదు నిర్మాణ పనులు కేవలం రాష్ట్ర అనుమతితోనే పొందవలసి ఉంది. గతంలో ఇలాగే పాలుట్ల రోడ్డు నిర్మాణాన్ని సైతం దశాబ్దాల తరబడి రేపు చేస్తా మాపు చేస్తామంటూ ఓట్లు దండుకున్నారు. అనంతరం వాటిఊసే మరచి ఉన్నారు. నియోజవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం పట్టణం నుండి రోడ్డు కేవలం 19 కిలోమీటర్లు మాత్రమే. కానీ ప్రయాణం వాహనదారులకు సుమారు గంట పైన పడుతుందంటే రోడ్డు నిర్మాణం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అడుగు అడుగుకు ఒక గుంత పట్టణం నుండి త్రిపురాంతకం కు ప్రయాణం గగనమే. పలుమార్లు ఈ రోడ్డుపై ప్రమాదాలు జరిగి అక్కడికక్కడే వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి పెద్ద చిట్టానే. కానీ ఈ రోడ్డు నిర్మాణం పై మాత్రం నాయకులు ఎందుకు శీతకన్ను వేశారో నేటికీ అర్థం కాని పరిస్థితి. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు నిర్మాణం సక్రమంగా లేకున్నా మాకేంటి ప్రజలతో పని అన్న రీతిలో నాయకులు సైతం ప్రవర్తిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని కుంట నుండి దోర్నాల వరకు కోట్లాది రూపాయలను విడుదల చేస్తుంది. ఇదే క్రమంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ చరిత్రలో నిలిచి రెండవ శ్రీశైలం గా ప్రపంచంలోనే పేరుగాంచిన త్రిపురాంతకం రోడ్డు నిర్మాణాన్ని అమలు పరచాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని భక్తులతో పాటు ప్రజలు సైతం కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం త్రిపురాంతకం రోడ్డు నిర్మాణాన్ని చేపడుతుందా లేక గత ప్రభుత్వం వలె ఓట్లు దండుకొని ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందా వేచి చూడాలి.

## కర్నాటక సంగీతంలో ప్రతిభ చూపిన

# జిల్లా వాసులు







అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి09)

2023–24 విద్యా సంవత్సరానికి శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయము హైదరాబాద్ వారు నిర్వహించిన కర్ణాటక సంగీతంలో సర్టిఫికేట్ పరీక్షలో నారాయణం తులసి, ఒంగోలుకు చెందిన రావినూతల సాయి లహరి ఈ ఇద్దరూ కూడా ప్రథమ శ్రేణి లో ఉతీర్ణత ను సాధించారని సంగీత శిక్షణాలయం నిర్వహకులు తెలిపారు. సంగీత శిక్షణాలయం ఆన్లైన్ లో కర్నూల్ నుంచి నేర్చుకునే శిరీష కూడా ప్రథమ శ్రేణి ని సాధించారని వీరందరికి శ్రీ మహతి సంగీత శిక్షణాలయం శుభాకాంక్షలు తెలియజేస్తోందని మీరు ఇలానే ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు లలితాపవన్ తెలిపారు.

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చోరీ




అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 09)

మండలంలోని కారుమానుపల్లి గ్రామంలో గల పొలాలకు ఏర్పాటు చేసిన 2 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు చోరీ చేసి రాగి తీగను అపహరించారు.అంతేకాకుండా ఉమ్మారెడ్డి పల్లి గ్రామంలో గ్రామం లో వాటర్ ట్యాంక్ బోరు మోటార్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను కూడా అపహరించారు.రైతులు తర్లుపాడు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పొలాలకి మోటారు బోరు ద్వారా నీరు కట్టుకోవాలని ఇలా దొంగలు అపహరించటం తో పైరుకి నీరు అందించాలి అంటే ఇబ్బంది అని పైరు ఎండిపోయే పరిస్థితి వస్తదని త్వరగా కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలనీ రైతులు గోడు వెళ్ళగక్కారు. విద్యుత్ అధికారులు అపహరించిన ట్రాన్స్ ఫార్మర్ లపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తామని తెలిపారు.

## కమలా కాన్సెప్ట్ స్కూల్ లో

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు





అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 09)

స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ మార్కాపురం నందు సంక్రాంతి సంబరాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పి పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ఎంపీ పుల్లయ్య అధ్యక్షత వహించి సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు హరిదాసు, జంగమ్మ దేవర, రైతు వేషాలు, గంగిరెద్దుల వారి వేషాలతో అందరినీ అలరించారు. తదనంతరం అన్నమయ్య సంకీర్తనలోని గొబ్బిళ్ళమ్మ గొబ్బిళ్ళు అనే పాడి పాటలు పాడి నృత్యాలతో అలరించారు. తర్వాత కార్యక్రమం లో భాగంగా బొమ్మల కొలువు చక్కగా అమర్చి ముత్తైదులకు తాంబూలం ఇచ్చారు అనంతరం చిన్నారులను కూర్చోబెట్టి భోగి పళ్ళు పోసి దీవించారు. చివరిగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

# రాక్ వెల్ స్కూల్ లో మిన్నంటిన సంక్రాంతి వేడుకలు

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 09)






రాక్ వెల్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, ఎస్వీకెపి కాలేజి విశ్రాంత అధ్యాపకులు పత్తి వెంగన్నలు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెన్న నాగార్జున రెడ్డి అధ్యక్షత వహించి సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు హరిదాసు, రైతు వేషాలు, గంగిరెద్దుల వారి వేషాలతో అందరినీ అలరించారు. అనంతరం అన్నమయ్య సంకీర్తనలోని గొబ్బిళ్ళమ్మ గొబ్బిళ్ళు అనే పాడి పాటలు పాడి నృత్యాలతో అలరించారు తర్వాత కార్యక్రమం లో భాగంగా బొమ్మల కొలువు చక్కగా అమర్చి ముత్తైదులకు తాంబూలం ఇచ్చారు. అనంతరం చిన్నారులను కూర్చోబెట్టి భోగి పళ్ళు పోసి దీవించారు. చివరిగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, విద్యార్థులతో గ్రూప్ ఫోటో దిగి, చిన్నారులను అలరించారు.

## వైసిపి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్


### పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి 09)



యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వైయస్.ఆర్.సీపీ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 13 న క్రికెట్ టోర్నమెంట్ యర్రగొండపాలెం హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. మొదటి బహుమతి విన్నర్స్ 50 వేల రూపాయలు,రెండవ బహుమతి రన్నరప్ కలదని, బెస్ట్ బ్యాట్స్ మెన్,బెస్ట్ బౌలర్,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.మధ్యాహ్నం క్రికెట్ ఆడే ప్లేయర్స్ కు భోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు.ఈనెల 12న మధ్యాహ్నం 2 గంటల లోపు ఎంట్రీ ఫీజ్ 500 రూపాయలు చెల్లించి టీమ్ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు ఆఫీస్ నెంబర్లు 8886422114,9676531818యర్రగొండపాలెం మండలం 9441126023,దోర్నాల మండలం 8008045504, త్రిపురాంతకం మండలం 9000759500, పెద్దారవీడు మండలం 9959522411, పుల్లలచేరువు మండలం 9701248637 లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## పాఠశాలలో రికార్డులు దగ్ధం



అగ్నిన్యూస్, మార్కాపురం(జనవరి 09): మండలం లోని పెద్దనాగులవరం హైస్కూల్ నందు గురువారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన గ్రామస్తులు వెంటనే బకెట్లతో నీళు తీసుకెళ్లి మంటలను అదుపు చేశారు. ఇటీవల కాలంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పాఠశాలలలో గత ప్రభుత్వంలో జరిగిన నాడు నేడు పనులను ఎంత మేరకు చేశారు ఏంటి అని ప్రక్షాళన చేయాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకటనతో నాడు నేడు సంబంధించిన రికార్డులు, బిల్లుల అవకతవకలు జరిగాయని అందుకనే పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో కొంతమంది గత ప్రభుత్వంలో లబ్ధి పొందిన నాయకులు దురాగతానికి పాల్పడినట్లు గ్రామస్తుల ఆరోపించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

### ఉచిత వైద్యాన్ని దూరంచేసే కూటమి ప్రభుత్వ



## దుర్మార్గపు చర్యలు మానుకోవాలి

అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల డిమాండ్

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 09): పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల వైద్యం కోసం నిర్మిస్తున్న మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల పరిశీలనకు మార్కాపురం మెడికల్ కాలేజీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామం పరిధిలోని మెడికల్ కాలేజీ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశంలో ఓటమి ప్రభుత్వం చర్యలు పేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేసే చర్యలను వారు ఖండించారు. మెడికల్ కాలేజీ కాలేజీ సంబంధించిన మూడు బ్లాకుల భవనాలు, పురుషుల మహిళల విద్యార్థుల వసతి భవనాలు 90 శాతం పూర్తయినయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పనులు ఆపడం జరిగిందని పనులు ఆపకుండా కొనసాగించి ఉంటే 99 శాతం పనులు పూర్తయి అయి ఉండేవని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పి పి పి పేరు చెప్పి మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ఆపి పేదలకు వైద్య సహాయం అందకుండా ప్రైవేటు పరం చేసే దుర్మార్గపు చర్యలు కూటమి ప్రభుత్వం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీని ప్రభుత్వమే వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ డాక్టర్లు, సిబ్బంది బదిలీల ప్రక్రియ నిలిపివేయాలని, మెడికల్ కాలేజీ వైద్య సేవలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. మెడికల్ కాలేజీ డాక్టర్లు, ఇతర సిబ్బంది రావడంతో ఓపీలు పెరగటం జరిగిందని ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో రావడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వ అనాలోచిత చర్యల మూలంగా వైద్యశాలలో రోగులకు వైద్యం అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలు అందించకపోగా ఉన్న సేవలను ప్రజలకు దూరం చేసే చర్యలను పూనుకోవడాన్ని వారు ఖండించారు. మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని కి వెంటనే నిధులు కేటాయించి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకొని, ప్రభుత్వమే నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రభుత్వ నిర్వహణలోనే కాలేజీ నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మెడికల్ కాలేజీకి సంబంధించిన డాక్టర్ల ,సిబ్బందిని బదిలీలు నిలుపుదల చేసి యధావిధిగా మెడికల్ కాలేజీ సిబ్బందితో వైద్య సేవలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని అడ్డుకొని ప్రైవేటీకరణ పేరు చెప్పి పేదలకు వైద్యాన్ని అందకుండా చేసే చర్యలకు సిద్ధపడితే అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు చూస్తూ ఉండబోమని ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కాలేజీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ సిపిఐ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య, కో– కన్వీనర్ సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పి. రిహానాభాను, వీసీకే పార్టీ డివిజన్ నాయకులు ఎన్ రాజు, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, సిఐటియు నాయకులు పి రూబెన్, జె నాగరాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, ఎంపీజే నాయకులు ఎస్.కె మీరావాలి తదితరులు పాల్గొన్నారు.










Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)